www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 14 జనవరి 2023





కడియం మండలంలోని పల్ల వెంకన్న నర్సరీలో సంక్రాంతిని పురస్కరించుకొని పువ్వులు , మొక్కలు కూర్పుతో 'గాలిపటం'ను రూపొందించి శుభాకాంక్షలు తెలిపారు.

కళ్ళాల్లో ధాన్యం.. కళ్ళల్లో దైన్యం

ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టరేట్‌ను ముట్టడించిన రైతులు

ప్రజాశక్తి-అమలాపురం

రైతు పండించిన పంట ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదు. దీంతో రైతులు శుక్రవారం ధాన్యం ట్రాక్టర్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. తమ ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసే గాని ఇక్కడి నుంచి వెళ్లి లేదని కలెక్టర్ కు తేల్చి చెప్పారు. అధికారులు ధాన్యం కొనుగోలు చేయకుండా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం పూర్తయిందని రైతుల వద్ద చెబుతున్నారు. పోనీ కొన్న ధాన్యానికైనా డబ్బులు చెల్లించారంటే అది లేదు. రబి పంటకు పెట్టుబడి పెట్టాలంటే రైతు దగ్గర డబ్బులు లేవు. కొందరు రైతులు తమతోపాటు పురుగు మందు సీసాలను తెచ్చుకుని ధాన్యం కొనుగోలు చేయకపోతే ఆత్మహత్యకు పాల్పడతామని అన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా రైతులతో మాట్లాడుతూ రైతులెవరు ఆందోళన చెందవద్దని ఉన్నతాధికారులతో చర్చించి రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించేలా ఇక్కడున్న ధాన్యం ట్రాక్టర్లను వెంటనే మిల్లుకు చేరేలా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రభుత్వం చెబుతున్న లెక్కలు ఇవే..

ప్రభుత్వం ఒక వైపు రైతులు పండించిన ప్రతి గింజ కొంటామని రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేసి నేరుగా రైతుల ఖాతాలో నగదు జమ చేస్తామని చెబుతున్న క్షేత్రస్థాయిలో ఇది అమలు కావడం లేదు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఖరీఫ్ గాను 1,38,921 ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేశారని అధికారులు చెబుతున్నారు. ఆర్‌బికె ల ద్వారా 1,38,921 ఎకరాలకూ కూడా ఇ క్రాప్ బుకింగ్ నమోదైందన్నారు. జిల్లా వ్యాప్తం గా ఇప్పటివరకు 2,37,376 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయటం జరిగిందని మిగిలిన ధాన్యం కూడా కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు ఇబ్బంది పడొద్దు అని అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ పంటకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 2,58,000 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. రైతుల నుంచి మిగిలిన ధాన్యాన్ని కూడా సేకరించేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాకు సంబంధించి ధాన్యం డబ్బులు రూ.475 కోట్లు చెల్లించాల్సి ఉండగా ఇప్పటివరకు రూ.425 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని మిగిలిన రూ.50 కోట్లు కూడా త్వరలోనే జమ చేస్తామని అధికారులు చెబుతున్నారు.


కలెక్టరేట్ వద్ద ధాన్యం బస్తాలతో వచ్చిన ట్రాక్టర్

ఇప్పటి వరకు ప్రభుత్వం కొనుగోలు చేయలేదు



మేము కోతలు కోసి ధాన్యం రాశులు చేసి నెల రోజులైంది. ఇప్పటి వరకు ప్రభుత్వం కొనుగోలు చేయలేదు. బయట వ్యక్తులకు అమ్మ వద్దు అని ప్రభుత్వ అధికారులు తెలియజేశారు. దీనిపై జెసి వద్దకు వెళ్లా, వారు టార్గెట్ అయిపోయింది అంటున్నారు, మొదటిలో ఇ క్రాప్ కింద మా పేర్లు నమోదు చేశారు, ఒక వైపు ధాన్యం కొనుగోలు చేయలేదు మరోవైపు రబీ పంట వేసుకోవాలి అని అంటున్నారు, తక్షణమే అధికారులు స్పందించి ధాన్యాన్ని కోనుగోలు చేయాలి.

-చిక్కం వెంకటరత్నం, రైతు, నడిపూడి, అమలాపురం రూరల్

ధాన్యం మొలకలు వస్తున్నాయి



రూ.వేలు పెట్టుబడితో పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకుండా ఇలా కళ్లాల్లో ధాన్యం ఉంది. ఎలుకలు, పందికొక్కులు ధాన్యాన్ని తినడం వలన రైతు విపరీతంగా నష్టపోతున్నాడు. మరోవైపు ధాన్యం మొలకలు వస్తున్నాయి. దీని గురించి ప్రభుత్వం అధికారులకు తెలియజేశాం. టార్గెట్ పూర్తి అయిపోయింది బయట వ్యక్తులకు అమ్ముకోవాలని అంటున్నారు. ఇప్పటికిప్పుడు ధాన్యాన్ని దళారులకు అమ్మితే గిట్టుబాటు ధర రాదు. ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి.

-గెద్దం పట్టాభిరామయ్య, కౌలు రైతు, జనుపల్లి, అమలాపురం రూరల్

మిగులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎంఎల్‌సి ఐవి డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

మిగులు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి డిమాండ్ చేశారు. శుక్రవారం రైతులు స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద ధాన్యం ట్రాక్టర్లతో నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మా దగ్గర టార్గెట్లు అయిపోయాయంటున్నారు. ఇంకా కోనసీమ మీకు బ్యాగులు ఇవ్వలేమని చెబుతోందంటే సిఎం జగన్ ప్రభుత్వ రైతు ప్రభుత్వం ఎలా అవుతుందని ప్రశ్నించారు. 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఇంకా రైతుల దగ్గర ఉందన్నారు. రైతులకు 21 రోజుల్లో కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు చెల్లిస్తామని ప్రభుత్వం ఆ మాట నిలబెట్టుకోవాలన్నారు. వెంటనే మిగులు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతులతో కలిసి వెళ్లి కలెక్టర్‌ను, వ్యవసాయ అధికారులను కలిసి మాట్లాడారు. అధికారులు స్థానిక ట్రాక్టర్లతో వచ్చిన ధాన్యాన్ని మిల్లుకు తరలించేలా హామీ ఇవ్వడంతో రైతులు కలెక్టర్ కార్యాలయం నుంచి వెనుతిరి గారు.

కోడిపందేలపై వీడని సందిగ్ధత

జిల్లాలో మినీబరుల ఏర్పాటుకు ప్రయత్నం

అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి-అమలాపురం

కోనసీమలో సంక్రాంతి అంటే ప్రధానంగా కోడిపందాలు జిల్లాలో మునిపెన్నడు లేని విధంగా పోలీస్ యంత్రాంగం కోడిపందేలపై ఉక్కు పాదం మోపింది. శుక్రవారం సాయంత్రం వరకు ఎక్కడా కూడా కోడి పందేల కోసం బరులు ఏర్పాటు చేయకుండా పోలీసులు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేశారు. ఓవైపు ప్రజాప్రతినిదులు అందరూ కలిసి అమలాపురం కాటన్ గెస్ట్ హౌస్ లో మంత్రి విశ్వరూప్‌తో భేటీ అయ్యారు.ఎట్టి పరిస్థితులను కోడిపందేలు నిర్వహించాలని, లేక పోతే స్థానిక ప్రజలతో పాటు రాజకీయంగా కూడా ప్రతిపక్షాలకు చులకన అవుతామని మంత్రి వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. ప్రతి ఏటా పోలీసులు కోడిపందేలు, గుండాట తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని ప్రకటనలు చేయడం.. చివరికి సంక్రాంతి మూడు రోజులు కోడిపందేలు, గుండాట లను నిర్వాహకులు నిర్వహించడం చూస్తూనే ఉన్నాం. అయితే ఈసారి పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. జిల్లా ఎస్‌పి కోడిపందేలకు అనుమతి ఇవ్వకపోవడంతో ప్రజాప్రతినిధులు సిఎంఒ కార్యాలయం నుంచి కోడిపందేల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. జిల్లాలో అక్కడక్కడ శివారు ప్రాంతాల్లో కోడిపందేల బరులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పోలీసులు సమాచారం అందుకుని వీటిని ఎక్కడెక్కడ వెంటనే ధ్వంసం చేస్తున్నారు. పి గన్నవరం మండలం మారుమూల లంక గ్రామాల్లో కోడి పందేల బరులు ఏర్పాటు చేయగా పోలీసులు వాటిని ధ్వంసం చేశారు. తాజాగా జిల్లాలో అల్లవరం మండలం కోడూరుపాడులో కోడి పందేల బరి వేసేందుకు చేసిన ప్రయత్నం అల్లవరం ఎస్ఐ శ్రీను నాయక్ భగ్నం చేశారు. ఎవరు అసాంఘిక కార్యకలాకలో పాల్పడిన చర్యలు తప్పని హెచ్చరించారు


గంటిపెదపూడిలో బరిని ధ్వంసం చేస్తున్నదృశ్యం


అల్లవరం మండలం కోడూరుపాడులో కోడిపందేలబరి

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సంక్రాంతి పేరుతో కోడిపందేలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో కోడిపందేలు నిర్వహించే ప్రదేశాలను శుక్రవారం తహశీల్దార్ వెంకటేశ్వరి, ఎఎస్ఐ వై. సత్యనారాయణ, ఎంఆర్ఐ ఎంవి.రమణలు పరిశీలించారు. అనంతరం నిర్వాహకులు, స్థానికులతో మాట్లాడి అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు కోడి పందేలు, పేకాట, గుండాట, బెల్టు షాపులు తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ వెంకటేశ్వరి హెచ్చరించారు. ఆమె వెంట విఆర్ ఒలు కెవి.రమణ, శ్రీమన్నారాయణ తదితరులు ఉన్నారు.


కోడిపందేలు నిర్వహించవద్దని తెలుపుతున్న తహశీల్దార్

తెలుగు లోగిళ్లలో సంక్రాంతి సందడి

ప్రజాశక్తి - ఆలమూరు

తెలుగు లోగిళ్లలో సంక్రాంతి సందడి మొదలైంది. ప్రత్యేకంగా గోదావరి జిల్లాల వాసులు ఈ వేడుకలను వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ జిల్లాల్లో కూడా కొన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక ఆకర్షణలతో నిండి గుర్తింపు పొంది ఉన్నాయి.
గుమ్మిలేరుకు ఎప్పుడు ప్రత్యేక స్థానమే.
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామం ప్రత్యేక స్థానం ఉంది.పశుపోషణకు దేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఈ గ్రామంలోని మహిళలందరూ ప్రత్యేక శ్రద్ధతో గోవుల పేడను సేకరించి ఒక భోగిదండను తయారు చేస్తారు ఏకంగా కిలోమీటరు పొడవైన దండను తయారు చేసి భోగి పండుగకు సిద్ధం చేశారు. ఈ దండ తయారీకి ఆరు టన్నుల గో పేడను వినియోగించామని వారంతా అంటున్నారు.

పల్లెల్లో కోలాహలంగా భోగి పండుగ

బాజాభజంత్రీలు, కోలాట నత్యాలు, బాణసంచ కాల్పుల మధ్య ఈ భోగి దండను గ్రామస్తులందరూ ఊరేగింపుగా తీసుకెళ్లి మంటల్లో వేసే దశ్యాలు సంక్రాంతి సంబరాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తాయి. దేశ విదేశాల నుంచి సంక్రాంతి పండుగకు సొంతూరు వచ్చే వారందరూ ఈ వేడుకలు చూడటానికి వస్తారు. ఆరేళ్లుగా ఈ భోగి దండను ప్రత్యేకంగా తయారు చేస్తూన్న ఆ గ్రామస్తులు పురాతన సంస్కతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నారు. **మండపేట** స్థానిక ఎస్‌ఎస్‌వివి మున్సిపల్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు స్కూల్ హెచ్‌ఎం గంట లతా ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భోగమంట వెలిగించి విద్యార్థితో కలిసి మంట చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొవ్వూరి గోపాలకష్ణారెడ్డి, ఎం.శ్రీనివాస్, వై. వెంకట్రావు, బి.నారాయణరావు, జి.ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.


ఆలమూరు మండలం గుమ్మిలేరులో మహిళలు తయారుచేసిన భోగిదండ


మండపేట ప్రభుత్వ పాఠశాల్లో సంక్రాంతి సంబరాలు


ఎస్ఎస్‌సి టెస్ట్ పేపర్లు అందజేస్తున్న అధికారులు

నిరంతర సాధనతోనే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-మండపేట

నిరంతర సాధనతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమని మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, ఎంఇఒ నయుడు రామచంద్రరావు అన్నారు. స్థానిక ఎస్-ఎస్‌వివి.మున్సిపల్ హై స్కూల్లో టెన్త్ విద్యార్థులకు ఉపాధ్యాయులు కొవ్వూరి గోపాలకృష్ణారెడ్డి ఆయన తల్లిదండ్రులు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి, సుభద్రమ్మ జ్ఞాపకార్థం ఎస్‌ఎస్‌సి టెస్ట్ పేపర్లను కమిషనర్, ఎంఇఒ చేతుల మీదుగా 50 మంది విద్యార్థులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు మెండు భవాని మురళి, పిల్లి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు గంట లత, వైసిపి పట్టణ అధ్యక్షులు ముమ్మిడివరపు బాపురాజు, ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, వై.వెంకట్రావు, బి.నారాయణరావు, జి.ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'




అప్పనపల్లి హుండీల ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

బాలబాలాజీ హుండీల ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాలా బాలాజీ హుండీ ఆదాయం 43 రోజుల్లో రూ.18,60,453, అన్నదానం హుండీల ద్వారా రూ.13,074 ఆదాయం సమకూరినట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎమ్‌కెటి.నాగ వర ప్రసాద్ తెలిపారు. జిల్లా దేవాదాయశాఖాధికారి కెఎన్‌విడి.ప్రసాద్, తనిఖీదారు జె.రామలింగేశ్వరరావుల పర్యవేక్షణలో శుక్రవారం లెక్కింపు జరిగింది. 90.500గ్రాముల వెండి వచ్చిందన్నారు. మేడపాడు(సామర్లకోట) బిక్కిన రామకష్ణ, సరితాదేవి దంపతులు శాశ్వత అన్నదాన నిధికి రూ.10,001 విరాళం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, సర్పంచ్ గెడ్డం మహాలక్ష్మి, సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అన్నదాన నిధికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలోని ప్రసిద్ధ వృణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని హైదరాబాద్ కొంపెల్లకు చెందిన యం.కళ్యాణ చక్రవర్తి శుక్రవారం స్వామి వారి అన్నదాన నిధికి రూ. రూ.1,00,008 ఇచ్చినట్లు ఇఒ సతీష్ రాజు తెలిపారు. ముందుగా దాతలు స్వామి వారిని దర్శించారు. దాతలకు ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రములతో సత్కరించారు. అనంతరం స్వామి వారి చిత్రపటమును బహూకరించారు.


దాతలకుస్వామివారిచిత్రపటం అందిస్తున్న అర్చకులు

ఘనంగా పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి - అంబాజీపేట

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒక్కచోట చేరుకుని తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. అంబాజీపేట జెడ్‌పిఉన్నత పాఠశాల్లో 1990-91 లో విద్యను అభ్యసించిన వారు తమ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. వీరంతా 32 ఏళ్ల అనంతరం శుక్రవారం జరిగిన ఆత్మీయత కలయిక సందర్భంగా ఒక చోట చేరి ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. తమకు విద్య నేర్పిన గురువులు ఆకెళ్ళ చంద్రరావు, పెదమల్లు సత్యానందం, యెల్లమెల్లి రామాంజనేయులు, శ్రీపాద సూర్యనారాయణలను సత్కరించారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొన్నాడ సురేష్, మద్దింశెట్టి వెంకటేశ్వరరావు, మంతా మారుతి, అప్పన రాము, అప్పన శ్యామ్, కొప్పినీడి ఈశ్వరరావు, మద్దింశెట్టి శ్రీనివాసు, బండారు రాజు ఓరుగంటి వేణుగోపాల్, అంకం మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.**కొత్తపేట** మండల పరిధిలోని అవిడి గ్రామంలోని చప్పిడివారి పాలెం రెడ్డి నరసింహం వెంకాయమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం1984-89 వరకూ పదో తరగతి చదివిన 5 బ్యాచ్ ల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. సంక్రాంతికి స్వగ్రామాలకు చేరుకున్న వారంతా పాఠశాల ఆవరణలో కలిశారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలు నెమరవేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడి చేశారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా విందు భోజనాలతో సందడి చేశారు. ఈ సంధర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించారు.


కార్యక్రమంలో పాల్గొన్నచప్పిడివారిపాలెం 'జెడ్‌పి' పాఠశాల పూర్వ విద్యార్థులు


కార్యక్రమంలో పాల్గొన్న అంబాజీపేట జెడ్‌పి ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థులు

విద్యుత్ ఉద్యోగుల క్రికెట్ టోర్నీ విజేత రాజమహేంద్రవరం

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్ర ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌లో రాజమహేంద్రవరం ఆపరేషన్ సర్కిల్ టీమ్ విజేతగా నిలిచింది. ఈ నెల 4 నుంచి 10 వరకు కాకినాడలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ నందు ఫైనల్స్‌కి డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రం జట్టు, రాజమహేంద్రవరం ఆపరేషన్ సర్కిల్ జట్టు తలపడ్డాయి. ఇందులో విజేతగా నిలిచిన రాజమహేంద్రవరం జట్టుకు ట్రోఫీని నిర్వాహకులు అందజేసి అభినందించారు. విజేతగా నిలిచిన జట్టులో మండలంలోని చొప్పెల్ల లైన్ మ్యాన్ అడబాల రామకష్ణ ఆల్రౌండ్ ప్రతిభతో సత్తా చాటారు. దీంతో ఎపి ట్రాన్స్ కో విశాఖ జోన్ సిఇ భాగ్యరాజు, ఎస్ఇలు గురుబాబు, నరసింహరావు, ఎస్ఇ సివిల్ ఇన్ఫో వేణు నాథబాబు, ఎస్ఇ టెలికాం కార్యదర్శి కాకినాడ సత్యం, ఇఇలే డీఎస్.వర్మ, జి.ప్రసాద్, ఎన్.శామ్యూల్ తదితరులు విజేతలను అభినందించారు.



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు


నిరుపేదలకు దుప్పట్లు అందజేస్తున్న తాతరాజు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-మండపేట

లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా స్థానిక ఆదర్శ హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సేవా సంస్థ, లయన్స్ క్లబ్ తదితర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండపేట లయన్‌క్లబ్ అధ్యక్షులు గుండు వీర తాతరాజు ఆధ్వర్యంలో లైన్ దాసరి తిరుమలరావు సతీమణి లయన్ దాసరి సుధారాణి జ్ఞాపకార్థం నిరుపేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ కురసాల సత్యనారాయణ, లయన్ అధికారి శ్రీనివాస్, లయన్స్ చిరుకురి బాపిరాజు, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.



ధృవ పత్రాలు అందిసున్న నాబార్డ్ ఎజిఎమ్

పరిశ్రమల స్థాపనకు రుణాలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అగ్రికలర్స్ మిషన్ ఆపరేటర్ ప్రొగ్రామ్‌లో శిక్షణ పొందినవారికి పరిశ్రమలు స్థాపనకు రుణాలు మంజూరు చేస్తామని నాబార్డు ఎజిఎమ్ స్వామి నాయుడు అన్నారు. నాబార్డ్, ఎపి స్కిల్ డవలప్‌మంట్ కార్యక్రమంలో భాగంగా పెదపట్నం లంక లో 35 రోజులు శిక్షణ పొందిన 30మంది అభ్యర్థులకు శుక్రవారం ధృవపత్రాలు ఆయన అందజేశారు.కార్యక్రమాల్లో డిఎస్‌డిఒ లోకమాన్, వేగి వెంకటేశ్వర రావు, గాలి దుర్గ, కె.గంగాధరమ్, డి. మంగ రాజు పాల్గొన్నారు.

సృజనాత్మకతకు ముగ్గుల పోటీల దర్పణం

ప్రజాశక్తి - అంబాజీపేట

మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకతకు ముగ్గులు పోటీలు దర్పణం పడతాయని సర్పంచ్ మట్టపర్తి నాగరాజు అన్నారు. వ్యవ సాయ సాగు ఉత్పత్తుల పురుగు మందుల కంపెనీ ఎఫ్‌ఎంసి వారి కంపెనీ సౌజన్యంతో పసుపల్లి పంచాయతీ ఆధ్వర్యం లో సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలను సర్పంచ్ ప్రారంభించారు.పసుపల్లి గ్రామ మహిళలు ముగ్గులు పోటీలలో పాల్గొన్నారు. ఎఫ్‌ఎమ్ సి సంస్థ ఎమ్ ఐఇ నారాయణ, ఎస్ఐఒ రమేష్, ఎండిఒ ప్రసాద్,సాయి, గ్రామ పెద్దలు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు


పోడియం వద్ద బైఠాయించిన ఎంఎల్ఎ గ్రూపు

వైసిపిలో మరోసారి తెరకెక్కిన విభేదాలు

- రసాభాసగా ఏలేశ్వరం మండల సమావేశం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం మండల సర్వసభ్య సమావేశం వైసిపి గ్రూపు విభేదాలతో రసాభాసగా మారి మరోమారు తెరకెక్కింది. ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ఎంపీటీసీలు బైఠాయించి నిరసన తెలిపారు. ఎంపిపి, ఎంఎల్ఎ గ్రూపుల ఎంపిటిసిల మధ్య వాగ్వాదంతో సమావేశం మొదలైంది. సోషల్ మీడియాలో ఎంపీటీసీలను సర్పంచ్లను కుక్కలతో పోల్చారని ఆరోపిస్తూ ఎంపీటీసీలు, సర్పంచులు ప్లకార్డులు చేపట్టి నినాదాలు చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ తన ప్రమేయం లేకుండా జరిగిం దని ఎంత చెప్పినా వినకుండా ఎండిఓ కార్యాలయం నుండి ఊరేగింపుగా బాలాజీ చౌక్ మీదుగా తహాశీల్దార్ కార్యాలయం వరకు ఎంఎల్ఎ గ్రూపు నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో జడ్పిటిసి నీరుకొండ రామకుమారి, వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్యలక్ష్మి, సాదె లోవరాజు ఎంపీటీసీలు ఇజనగిరి ప్రసాద్, సర్పంచులు బీసెట్టి అప్పలరాజు, కునపురెడ్డి వెంకటేశ్వరరావు, బుద్ధ సూర్యప్రకాశరావు, పి ఎ సి ఎస్ అధ్యక్షుడు చిక్కాల లక్ష్మణరావు మహిళ ఎంపీటీసీలు, సర్పంచులు ఉన్నారు.

నుకాలమ్మ ఆలయం స్వాధీనం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక స్టేషన్ సెంటర్లో ఉన్న నూకాలమ్మ ఆలయాన్ని శుక్రవారం దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం.విజయరాజు అధికారులు స్వాధీనం చేసుకు న్నారు. సుమారు 30 ఏళ్ల క్రితం వరకు నూకాలమ్మ ఆలయం శిథిలావస్థలో ఉండేది. దాంతో పట్టణ ప్రముఖులు, పరిసర ప్రాంతాల రైతులు అప్పటి దేవదాయ శాఖ మంత్రి పంతం పద్మనాభం ఆధ్వర్యంలో నూకాలమ్మ ఆలయాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి, పట్టణ ప్రజల సహకారంతో నూతన ఆలయం నిర్మాణం చేశారు. అప్పట్లో ఆలయ సమీపంలో ఉన్న పెట్రోలు బంకు స్థలంపై వివాదం ఏర్పడటంతో బంకు నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పు దేవాలయానికి అనుకూలంగా వచ్చింది. నూకాలమ్మ ఆలయాన్ని దేవదాయ శాఖ స్వాధీనం చేసుకోవాలని రెండేళ్ల క్రితమే ఆదేశాలు కూడా వచ్చాయి. అయితే ఇప్పటి వరకు ఆలయాన్ని స్వాధీనం చేసుకోక పోవడంతో శుక్రవారం దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం.విజయరాజు ఆధ్వర్యంలో ఆలయాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఆలయానికి ఉన్న పాత పెట్రోలు బంకు స్థలాన్ని ఆలయానికి చెందిన షాపింగ్ కాంప్లెక్సు ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ ఫణి కుమార్, ఈఓ జగన్నాథశ్రీనివాసు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


నిత్యాన్నదానానికి విరాళంగా చెక్కు అందజేస్తున్న దాత వెంకటరాజు

నిత్యాన్నదానానికి రూ. 5.11 లక్షల విరాళం

ప్రజాశక్తి - సామర్లకోట

కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామ ప్రముఖులు కర్రి సత్య నారాయణ కుమారుడు కర్రి వెంకటరాజు కుటుంబం సామర్లకోట కుమార రామ భీమేశ్వర ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి రూ.5,11,116 లు విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని శుక్రవారం పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప సమక్షంలో ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వరరావుకు చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబాన్ని ఎంఎల్ఎ చినరాజప్ప, రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు దవులూరి సుబ్బారావులు అభినందించారు. కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్ బలుసు వాసు, నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, తాతపూడి కష్ణవంశీ, పడాల వీరబాబు, ఆలయ పండితులు, బిక్కిన సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ అంశాల్లో ప్రగతి చూపాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో తహాశీల్దార్లు, రీ సర్వే డిప్యూటీ తహాశీల్దార్ లతో ఆర్డిఓ బివి రమణ శుక్రవారం సమావేశం నిర్వహిం చారు. జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షకు సంబంధించి రీసర్వే పూర్త యిన గ్రామాలలో భూ హక్కు పత్రాల పంపిణీ వేగవంతం చేయాల న్నారు. ముఖ్యంగా కాకినాడ నుండి రాజానగరం వరకు నిర్మించి తలపెట్టిన భారత మాల జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, రెవెన్యూ ధ్రువపత్రాలు సకాలంలో మంజూరు చేయాలని, పండగల నేపథ్యంలో ఏ విధమైన కోడిపందేలు, జూద క్రీడలు జరగకుండా పోలీసు వారితో సమ న్వయం చేసుకోవాలన్నారు. కొత్త సినిమాలు విడుదల నేపథ్యంలో టికెట్లకు సంబంధించి ఏ విధమైన బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా థియేటర్లపై ప్రత్యేక నిఘా పెట్టి సినిమా థియేటర్లు తనిఖీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎఒ వరహాలయ్య. తహాశీల్దార్లు. రీ సర్వే డిప్యూటీ తహాశీల్దార్ లు పాల్గొన్నారు.

'వందే భారత్'కు అనువుగా ట్రాక్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభంకానున్న సికింద్రాబాద్-విశాఖపట్నంల మధ్య కొత్తగా ఏర్పాటు చేసిన వందే భారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు రాక పోకలకు దీటుగా ట్రాకు తట్టుకునే విధంగా రైల్వే ట్రాక్ల మర మ్మతులను శుక్రవారం సామర్లకోట రైల్వే స్టేషన్లో ప్రారం భించారు. విశాఖపట్నం నుండి సికింద్రాబాద్కు 702 కిలోమీటర్ల దూరాన్ని కేవలం ఎనిమిదిన్నర గంటల సమయంలో సుమారు 82.58 కెఎంపిహెచ్గా ప్రయాణి స్తుంది. దీని ఒత్తిడి తట్టుకునే విధంగా ప్రత్యేక అధునాతన యంత్ర పరికరాలతో ట్రాకుల పరిశీలన, మరమ్మతులు చేపడుతున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు.

ఈ పనులకు గాను వందలాదిమంది రైల్వే ఇంజనీరింగ్ అధికారులు, టెక్నికల్ ఇంజనీర్లు సిబ్బంది సామర్లకోటకు చేరుకున్నారు. ఇప్పటికే వందే భారత్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం చేరి తిరిగి గురువారం రాత్రి తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో విశాఖపట్నం నుంచి సామర్లకోటకు చేరుకొని విజయవాడ మీదుగా ట్రైల్ రన్ పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో సామర్లకోట రైల్వే స్టేషన్లోని ఒకటో నెంబర్ రైల్వే ట్రాక్లో మరమ్మతు కార్యక్రమాలు అధికారులు వేగవంతం చేశారు. అలాగే మూడో నెంబర్ ట్రాక్ను పరిశీలించి లోపా లను సరి చేయనున్నట్లు రైలు అధికారులు సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ రమేష్ సిబ్బందికి సూచనలు అందించారు.


రైలు ట్రాకు మరమ్మతుల పనులు పర్యవేక్షిస్తున్న స్టేషన్ మాస్టర్ రమేష్



'కోట'లో ఒక నిమిషం హాల్ట్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

అసలు హాల్టు లేని రైల్వే స్టేషన్లలో కొత్తగా ప్రారంభిస్తున్న వందే భారత్ ఎక్స్ప్రెస్ విశాఖ-సికింద్రాబాద్- విశాఖ రైలుకు మొదటి రోజు ఒక నిమిషం హాల్టును ఇస్తూ దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 15వ తేదీన సంక్రాంతి పర్వదినాన ప్రధాని మోదీ ప్రారంభించనున్న ఈ రైలును 16వ తేదీ సోమవారం నుండి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మేరకు రైలు నడిచే అన్ని స్టేషన్ల మధ్యలో హాల్టు లేని స్టేషన్లలో సైతం ఒక్క నిమిషం హాల్ట్ ఇమ్మని డిప్యూటీ సీఏఎం ఎనికె మురళీధర్ నాయర్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు 16వ తేదీ సాయంత్రం 6.19 నిమిషాలకు వచ్చి ఒక్క నిమిషం ఆగి 6.20 నిమిషాలకు విశాఖవైపు వెళుతుంది. ప్రతి ఆదివారం ఈ రైలుకు విరామం ఇచ్చారు. కేవలం ఆరు రోజులు మాత్రమే ప్రయాణిస్తుంది. సామర్లకోటలో ఒక నిమిషం హాల్టు ఇచ్చిన విషయాన్ని సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ ధ్రువీకరించారు.

ముగిసిన జాతీయస్థాయి టిటి పోటీలు


విజేతలతో నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో ఐదు రోజులపాటు జరిగిన జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు శుక్రవారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అకాడమీ చైర్మన్ ఆర్.భాస్కరరామ్ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజప్ప మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. మరో ముఖ్య అతిథి మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను ప్రోత్సహిస్తూ టేబుల్ టెన్నిస్ కు గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అకాడమీ చైర్మన్ భాస్కర్ రామ్ మాట్లాడుతూ పెద్దాపురంలో జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలను సమర్థవంతంగా నిర్వహించిన ఘనత శ్రీ ప్రకాష్ ఎన్ర్జీ స్కూల్ యాజమాన్యానికి దక్కుతుందన్నారు. శ్రీ ప్రకాష్ డైరెక్టర్ సిహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ బాల బాలికలకు వేర్వేరుగా అండర్ -14 అండర్ -19 విభాగాలుగా డబుల్స్, సింగిల్స్ పోటీలు నిర్వహించాన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరూ అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించారన్నారు. క్రీడలకు చీఫ్ రిఫరీ సూర్యారావు, అసిస్టెంట్ చీఫ్ రిఫరీ వేణుగోపాల్, సాంకేతిక బృందం విశేష తోడ్పాటును అందించారన్నారు. ఈ సభలో విజేతలందరికీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన కర్ర సాము, రోప్ స్కిప్పింగ్ వంటి విన్యాసాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సభలో తూర్పుగోదావరి జిల్లా ఒలెంపిక్ అసోసియేషన్ సెక్రటరీ పద్మనాభం పాల్గొన్నారు.


విశాఖపట్నం జిల్లా జట్టుకు ట్రోఫీ నగదు బహుమతి అందిస్తున్న శివన్నారాయణ

వాలీబాల్ టోర్నీ విజేత విశాఖ

ప్రజాశక్తి - తాళ్లరేవు

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి.మల్లవరం పెద్ద పేటలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో విశాఖపట్నం జిల్లా జట్టు విజేతగా నిలువగా, కాకినాడ జిల్లా పి. మల్లవరం జట్టు రన్నరప్ స్థానాన్ని కైవసం చేసుకుంది. మూడవ స్థానాన్ని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా యానం జట్టు, నాలుగో స్థానాన్ని తూర్పుగోదావరి జిల్లా జట్లు దక్కించుకున్నాయి. పోటీల్లో విజయనగరం, కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాలతో పాటు పాల్గొన్న అన్ని జట్లకు ట్రోఫీ, నగదు బహుమతులను ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్మన్, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుడుపూడి శివన్నారాయణ అందజేశారు. కార్యక్రమంలో కోరంగి మాజీ సర్పంచ్ బర్రె లక్ష్మీనరసింహరాజు, యువ నాయకులు కుడుపూడి శ్రీనివాస్, దున్న శ్రీకాంత్, పిల్లి వీరనాగు, ఉప సర్పంచ్ పంపన రామకృష్ణ, ఎడ్ల కుటుంబరావు, సోను, పంచాయతీ వార్డు సభ్యులు, ఫిజికల్ డైరెక్టర్ గుత్తుల మల్లేశ్వరరావు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

మిల్విన్ జోన్స్కు ఘన నివాళి

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థ అయిన లయన్స్ క్లబ్ ను స్థాపించిన ఫౌండర్ మిల్వేన్ జోన్స్ జయంతి సందర్భంగా శుక్రవారం సామర్లకోట లయన్స్ క్లబ్ శ్రీ భీమేశ్వర ఆధ్వర్యంలో స్థానిక క్లబ్ భవనంలోనూ, పట్టణంలోను నిరుపేదలకు దుప్పట్లు, చీరలు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షురాలు సిరివరపు సుధారాణి, కార్యదర్శి సేపేని సురేష్, డిస్ట్రిక్ట్ చైర్మన్ చిత్తలూరి వీర్రాజు (రాజా) జోన్స్ చిత్రం పటం వద్ద నివాళులర్పించి సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ నాయకులు కర్రీ ఆదినారాయణ రెడ్డి, మార్తాల విజయభాస్కర్ రెడ్డి, గుండు శంకర్రావు, యార్లగడ్డ పెదబాబు పాల్గొన్నారు.


సామర్లకోటలో పేదలకు దుస్తులు అందిస్తున లయన్స్ ప్రతినిధులు

పేదలకు లయన్స్ క్లబ్ దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి పురస్కరించుకుని ఏలేశ్వరంలో పేదలకు దుప్పట్లు బట్టలు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను వివరించారు. జోన్ జీవిత విశేషాలను, ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో జ్యోతుల శ్రీనివాస్, కందుల ప్రభాకర్, ఉడతల రమణారావు తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ వనమాడి

ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే జీఓ1

ప్రజాశక్తి - కాకినాడ

వైసిపి ప్రభుత్వంపై ప్రజలలో వచ్చిన వ్యతిరేకతను తట్టుకోలేకే ప్రజా సంఘాలు ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు జగన్ ప్రభుత్వం జీవో నెంబర్.1 తీసుకువచ్చిదని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో విమర్శించారు. ఈ సందర్భంగా సమావేశంలో జీఓ1, జనవరి 18న జరగ బోయే ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలపై చర్చించారు. ఈనెల 14 వ తేదీన జీవో నెంబర్ -1 కు వ్యతిరేకంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు భోగి మంటలలో జీవో నెంబర్ వన్ ప్రతులను తగలబెట్టాలని సూచించారు. జనవరి 18న ఎన్టీఆర్ వర్ధంతిని ప్రతి డివిజన్లో ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. సమావేశంలో టిడిపి నాయకులు గదులు సాయిబాబా, ఎంఎ తాజుద్దీన్, ఖాన్, తుమ్మల రమేష్, వొమ్మి బాలాజీ, అమన్ జైన్, అంబటి చిన్న, చింతలపూడి రవి, దండుప్రోలు నాగబాబు, కె వి ఎస్ ఎన్ మూర్తి, మేడిశెట్టి చిన్ని కోడూరు పెద్ద, సయ్యద్ అలీ పాల్గొన్నారు.

ఉప్పంగల ఎంపిటిసి మాజీ సభ్యులు ఆదిలక్ష్మి మృతి

ప్రజాశక్తి - తాళ్ళరేవు

ఉప్పంగల మాజీ ఎంపీటీసీ సభ్యురాలు, వైసిపి నాయకురాలు కాదా ఆదిలక్ష్మి (71) శుక్రవారం మృతిచెందారు. ఆమెకు భర్త సూర్యారావు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు కాదా శ్రీనివాస్ ప్రస్తుతం వైసిపి ఎంపిటిసిగా సేవలం దిస్తున్నారు. టిడిపి అధికారంలో ఉన్న సమయంలోనే వైసిపి తరపున మండలంలోనే అత్యధిక మెజారిటీతో ఆదిలక్ష్మి గెలుపొంది రికార్డ్ సృష్టించారు. ఆమె 2014 నుంచి 2019 వరకు ఎంపిటిసి సభ్య రాలుగా సేవలందిం చారు. ఆదిలక్ష్మి మృతిపై ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, ఎంపీపీ రాయుడు సునీత, జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, కుడుపూడి శివన్నారాయణ, ఉప్పంగల సర్పంచ్ శాఖ శంకరుడు, వైసిపి గ్రామ కమిటీ కన్వీనర్ దవులూరి శ్రీరామ్మూర్తి, నాయకులు బిళ్ళకుర్తి కొండలరావు, దడాల సువర్ణలత సంతాపం తెలియజేశారు.


కాదా ఆదిలక్ష్మి. (ఫైల్)

బాధిత కుటుంబాలకు బీమా సొమ్ము పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 9,11 వార్డుల పరిధిలో మరణించిన ముగ్గురు వ్యక్తుల కుటుంబ సభ్యు లకు ఒక్కొక్కరికి రూ లక్ష చొప్పున మంజూరైన బీమా సొమ్మును శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పెంటకోట సత్తిబాబు, బలుసు భీమరాజు, ఆరేళ్ల వీర రాఘవ, కొట్టి పవన్ కుమార్, కౌన్సిల్ కోఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

పెద్దాపురం ఎస్ఐగా సురేష్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎస్ఐగా వెలుగుల సురేష్ శుక్రవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. కాకినాడ ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై పెద్దాపురం ఎస్ఐగా వచ్చారు. ఇప్పుడు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సురేష్ గతంలో సంవత్సరం పాటు పెద్దాపురం ఎస్ఐగా పనిచేశారు.

ఏరియా ఆసుపత్రిలో ఆధునిక ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి -రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో గల ఏరియా ఆస్పత్రిలో ఆధునిక ల్యాబ్ను, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్ప్ డెస్క్ ను రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. సామాన్యులు అందరికీ ఉపయోగపడే విధంగా అన్ని వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చారని అన్నారు. రామచంద్రపురం ఏరియా ఆస్పత్రిలో ఆధునిక ల్యాబ్ వల్ల అనేక పరీక్షలు ఇక్కడ నిర్వహించే అవకాశం ఉందన్నారు. సామాన్యులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బి.వీరభద్రుడు, వైద్యులు ప్రవీణ్, మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీదేవి, ఏరియా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


ల్యాబ్ ను ప్రారంభిస్తున్న మంత్రి వేణు

ఘనంగా ప్రవీణ్ పుట్టినరోజు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఆంధ్ర సేవా రత్న, ఉపాధ్యాయ జెఎసి రాష్ట్ర నాయకులు కరాటం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రెడ్డిపల్లి, అమలాపురం, ఉప్పలగుప్తం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల వద్ధులు, వికలాంగులకు, పేదలకు నగదు సాయం, దుస్తులు, పండ్లు, అందించారు. పలువురు ప్రముఖులు ప్రవీణ్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేకులు కట్ చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కె.నరసింహ రావు, ప్రిన్సిపల్ కరాటం మనోహర్, జెఎసి .కన్వీనర్ బండారు రామ్మోహన్ రావు, పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని తంటికొండ శివారు పేకాట ఆడుతున్న ఆరుగునికి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు గోకవరం ఎస్ఐ శివ నాగబాబు, సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.12,720 నగదు, పేకలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాలలను మన-బడి నాడు-నేడు కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అసౌకర్యము లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ హాలులో విద్యాశాఖకు చెందిన మండల విద్యాశాఖ అధికారులు జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ కు చెందిన ఎపిఎంలతో సమావేశం నిర్వహించి బాల్యవివాహాలు నిరోధం, బడి బయట పిల్లలు లేకుండా చర్యలు ఇత్యాది అంశా లపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మన-బడి నాడు-నేడు రెండో దశ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో ఎంఇఒలు పర్యవే క్షించాలని ఆదేశించారు. బాల్య వివాహాలను ఎపిఎం, ఐసిడిఎస్ సిబ్బంది సహకారంతో నిరోధానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పిల్లలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లడం, వయసు పెరగడంతో బడిమానివేయడం, తల్లిదండ్రులు తమతో పాటు పిల్లలను పనులకు తీసుకువెళ్లడం వంటి వివరాలపై ఆయన అధికారులతో సమీక్షించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించే విధంగా విద్యాబోధన అనేది పటిష్టంగా ఉండాలన్నారు. నవోదయ ప్రిన్సిపల్ రామిరెడ్డి మాట్లాడుతూ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతికి ప్రవేశాలు కల్పిస్తారన్నారు. ఈ నెల 31 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని, ఎంఇఒలు తమ తమ పాఠశాలలో ఐదో తరగతి విద్యను అభ్యసించుచున్న వారి ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేయించాలని కోరారు. విద్యార్థు లలో నవోదయ పట్ల ఆసక్తిని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పీడీ వి.శివ శంకర్ ప్రసాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్వి.రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అల్లరి మూకలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లులో రాత్రి వేళల్లో అల్లరి మూకల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు, వ్యాపా రులు కోరుతున్నారు. కాకతీయ కల్యాణ మండపం వద్ద నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన ప్లెక్సీని చించేశారన్నారు. అలాగే గురువారం రాత్రి బస్టాండ్ ఎదురుగా హోటల్ వద్ద ఉన్న గ్యాస్ పొయ్యిని ధ్వంసం చేశారన్నారు. పోలీసులు స్పందించి పెట్రోలింగ్ పెంచాలని, అల్లరి మూకలను కట్టడి చేయాలన్నారు.

'ఎంఎల్ఎ మాట్లాడినవన్నీ అసత్యాలే'

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేటలో బంగారం గుడి వద్ద సిసి రోడ్డు ప్రారంభానికి విచ్చేసిన ఎమ్ఎల్ఎ చిర్ల జగ్గి రెడ్డి స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో సభలో మాట్లాడినవన్నీ అసత్యాలేనని టిడిపి మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. టిడిపి నాయకులు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రెండేళ్ల పాటు కనీసం మరమ్మతులు చేయకుండా రోడ్డును దుస్థితి పాలు చేసిన వైసిపి నేత ఇప్పుడు నీతులు చెబుతున్నారు.

సంక్షేమం, అభివృద్ధే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి-కొత్తపేట

సంక్షేమం, అభివృద్ధి వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేటలో పాత రామాలయం నుంచి కాపు కళ్యాణ మండపం వరకు 450 మీటర్ల మేర రూ.కోటీ నలభై లక్షలతో నిర్మించిన ఆర్అండ్బి రోడ్డు, డ్రైన్ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో చేయలేకపోయిన కొత్తపేట బంగారమ్మ గుడి ఆర్ అండ్ బి రోడ్డును సిసి రోడ్డుగా నిర్మించి దానికి రెండు వైపులా డ్రైన్ నిర్మాణం సిఎం జగన్ పాలనలో సాధ్యమైందన్నారు. సంవత్సరం క్రితం సంక్రాంతి కానుకగా రావులపాలెం నుండి పలివెల వంతెన వరకు సుమారు 10 కి.మీ రోడ్డును రూ.8 కోట్ల 30 లక్షలతో నిర్మించి 2022 సంక్రాంతి కానుకగా అందించామన్నారు, వైసిపి ప్రభుత్వ హయాంలో కొత్తపేట నియోజకవర్గంలో ఎక్కువ రోడ్లు నిర్మించామన్నారు.


ల్యాబ్ ను ప్రారంభిస్తున్న మంత్రి వేణు